# రాష్ట్ర ప్రభుత్వం వల్లే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరైతే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారో వారి అభ్యర్థిత్వాన్ని నామినేషన్ ను తిరస్కరణకు గురి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుంది,దీనిని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజకీయ పార్టీలకు దీటుగా టిఆర్ఎస్ డీ పార్టీ ప్రత్యామ్నాయంగా ఉన్నటువంటి మా తెలంగాణ రక్షణ సమితి పార్టీనీ నీరుగార్చే విధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దళితుల ఓట్లు అధికంగా ఉన్న నేపథ్యంలో.. టిఆర్ఎస్ డీ పార్టీ అభ్యర్థిగా దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన కంచర్ల మంజూష ను, తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ టిఆర్ఎస్ డి పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థినీగా పెట్టిన సందర్భంలో టిఆర్ఎస్ డి పార్టీ అధికంగా ఓట్లు చీల్చుతాయని దురుద్దేశం తోనే రాష్ట్ర ప్రభుత్వము నామినేషన్ వేసిన సందర్భంలో అనేక కుట్రలు చేయడం వెనుక అంతర్యం ఏమిటని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లకు ముందు విద్యార్థిని విద్యార్థులను, నిరుద్యోగులను, వృద్ధులను ఉద్యోగస్తులను, అనేక గ్యారంటీల పథకాలను తెలంగాణ ప్రజలకు ప్రవేశపెట్టి ఆ పథకాలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని మోస పూరిత హామీలు గుప్పించి ఇప్పటివరకు అమలు చేయకుండా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా ప్రజలను మోసగించే విధంగా హామీలను ప్రకటించిన నేపథ్యంలో. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో. ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపేలక్ష్యం గా ఉండాలని టిఆర్ఎస్డి పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థినీ కంచర్ల మంజూష నామినేషన్ తిరస్కరణ వెనుక అనేక కుట్రలు చేయడం దురదృష్టకరమని తీవ్రంగా ఆరోపిస్తున్నాం. కేంద్ర ఎలక్షన్ కమిషన్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు, ఈ కుట్రలను తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం గమనించాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమం లో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, మహిళా రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప, కనుకుంట్ల రమేష్ నేరెళ్ల జయపాల్ గౌడ్, నీలం బిక్షపతి,శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న గోదావరిఖనిలో జరిగే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటీయు) ఆర్ జి వన్ 4వ మహాసభను జయప్రదం చేయండి

గోదావరిఖని టౌన్, రిపోర్టర్-(శుభోదయం న్యూస్):




గోదావరిఖని పట్టణంలో శ్రామిక భవన్ సిఐటియూ కార్యాలయం గోదావరిఖనిలో ఆర్జీ వన్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేల్పుల కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ సింగరేణి ఆర్జీవన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నాలుగో మహాసభ ఈనెల 31వ తేదీన గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, దీనికి అన్ని సెక్షన్ల కార్మికులు హాజరు కావాలని అన్నారు.ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా కొన్ని సమస్యలు పరిష్కరించుకున్నప్పటికీ ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని దీనికి కారణం సింగరేణి యాజమాన్యం, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నారు. కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలం చేసి కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను హరించి వేసే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా దాని గురించి ఆలోచించడం లేదని, అదేవిధంగా సింగరేణిలో లాభాల వాటా కాంట్రాక్ట్ కార్మికులకు 20వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యమించినప్పటికీ సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయ్యి గత సంవత్సరం ఇచ్చిన 5 వేలకు తోడుగా మరో 500 రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. అవి కూడా దసరా పండుగకు ముందు ఇవ్వాల్సి ఉంటే ఇప్పటికీ ఇంకా కొన్ని సెక్షన్లకు రాకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. భవిష్యత్తులో సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి ఈ మహాసభల్లో నిర్ణయాలు చేయడం జరుగుతుందని అందుకని ఆర్ జీ వన్ పరిధిలోని వివిధ సెక్షన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా కార్మిక వర్గానికి పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ కార్యదర్శి సిహెచ్.ఉపేందర్, ఉపాధ్యక్షులు ఇండ్ల ఓదెలు, కమిటీ సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.

# కోనాపూర్ లో లీలా గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం





రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మోహన్ నాయక్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు ఆయనకు శాలువా కప్పి డప్పు చప్పులతో స్వాగతం పలికి ర్యాలీగా వైద్య శిబిరానికి ఆయనను ఆహ్వానించారు.ఈ సందర్భంగా కోనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో బీపీ షుగర్ థైరాయిడ్ తదితర వ్యాధులకు సంబంధించిన సుమారుగా 500 మంది రోగులకు మోహన్ నాయక్ తగిన పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.డాక్టర్ మోహన్ నాయక్ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిరుపేద రోగులకు వైద్య సేవలు అందించడం చాలా అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గడ్డం సురేష్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి సతీష్,జిల్లా నాయకులు మామిడి సిద్ధరాములు,కరికె విద్యాసాగర్,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశాంత్,చాకలి భీమయ్య,గణేష్ నాయక్,సురేష్ నాయక్,కరికె రమేష్,కరికె రాజు లీలా గ్రూప్ సభ్యులు డాక్టర్ల బృందం గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

పరిగి రిపోర్టర్(శుభోదయం న్యూస్):

దోమ మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో ఉచిత గ్యాస్ పొందుట గురించి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది. కావున తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదవాళ్ళు ఈ పథకానికి డిజిటల్ రేషన్ కార్డు, రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులు, ఇంటి ప్రధాన మహిళ బ్యాంకు పాస్ బుక్, మహిళకు సంబంధించిన రెండు ఫోటోలు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని ఎలాంటి విచారణ లేకుండా తెల్ల రేషన్ కార్డు పొందిన చాలామంది ధనవంతులు దరఖాస్తు చేసుకోకుండా పేదవారికి అవకాశం ఇవ్వాలని దోమ హెచ్ పి గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



గోదావరిఖని పట్టణంలో ఆదివారం రోజున రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖనిలోని దుర్గా నగర్ (ఆర్.కె) గార్డెన్స్ లో నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరుల ను ఆశీర్వదిస్తూ, వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ కుమారుడు వివాహానికి హాజరైన రామగుండం ఎమ్మెల్యే,టీ పిసిసి నాయకులు

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



పెద్దపల్లి జిల్లా. గోదావరిఖని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ కుమారుడు వివాహానికి హాజరైన టీపీసీసీ నాయకులు జననేత పెర్క శ్యామ్, గోదావరిఖని లోని ఆర్ఆర్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారి కుమారుడు అనుదీప ప్రియాంక వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ నాయకులు, జననేత పెర్క శ్యామ్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు, రాజకీయ, కార్మిక, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద స్వెట్టర్ మార్కెట్ ప్రారంభం

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



చలి కాలపు తాకిడిని తట్టుకునే నాణ్యమైన ఉన్ని వస్త్రాలను.సేవ రూపంలో టిబెటియన్ చిరు వ్యాపారులు అందించటం అభినంద నీయమని. మున్సిఫల్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళీ స్వామి అన్నారు. గోదావరిఖని మున్సిఫల్ టీ జంక్షన్ వద్ద ఏర్పాటైన టిబెటియన్ రిఫ్యూజీ స్వెట్టర్ మార్కెట్ ను మహంకాళి స్వామి ప్రారంబించారు. నాణ్యత తో, సరసమైన ధరలకు ఉన్ని వస్త్రాలు రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు అందించాలని సూచించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పలు పక్షాల బాధ్యులు కాల్వ లింగస్వామి, దయానంద్ గాంధీ, మార్కెట్ లీడర్ కందిన్ తదితరులు ఉన్నారు.

## ఉజ్వల పథకం క్రింద ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తులు చేసుకోండి

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత సామాజిక గ్యాస్ కనెక్షన్ అందించే ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం నాడు మండల బిజెపి అధ్యక్షులు గొల్లపల్లి నవీన్ గౌడ్ అన్నారు.ఈ పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ పొందుటకు రేషన్ కార్డు,కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు బ్యాంక్ అకౌంట్ వివరాలను జిరాక్స్ పత్రాలను స్థానికంగా అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు సమర్పించాలన్నారు.ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు తాము ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించుకో వచ్చున్నారు. అందువల్ల నూతన రేషన్ కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

